ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 04.08.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశ యాక్ట్ ఈస్ట్ పాలసీని మరింత ముందుకు తీసుకువెళ్లే ఉద్దేశ్యంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిజీ, న్యూజిలాండ్, తైమూర్ లెస్టే దేశాలలో తొలిసారి పర్యటన జరపనున్నారు.
2. రక్షణ దళాలకు సంబంధించిన ఆర్థిక అంశాలను చర్చించడానికి భారత త్రిదళాధిపతి జనరల్ అనిల్ చౌహాన్ న్యూఢిల్లీలో రేపు ఒక సమావేశం నిర్వహిస్తారు.
3. నీటి వృధాను అరికట్టే ఉద్దేశ్యంతో ఏర్పాటైన పైలట్ ప్రాజెక్ట్ ను చండీగడ్ లోని మనీమజ్రాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు ప్రారంభించారు.
4. పారిస్ ఒలింపిక్స్ హాకీలో భారత పురుషుల జట్టు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో బ్రిటన్ను ఓడించి సెమీఫైనల్లోకి ప్రవేశించింది.

**PREZ- VISIT**

ఫిజీ, న్యూజిలాండ్, తైమూర్ లెస్టే దేశా ల పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రాత్రి బయలుదేరి వెళ్లారు. రాజధాని సువాలో రాష్ట్రపతి ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు. ఫిజియన్ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తారు. అలాగే అక్కడి ప్రజలతో సంభాషిస్తారు. న్యూజిలాండ్లో రాష్ట్రపతి ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. వెల్లింగ్టన్లో అంతర్జాతీయ విద్యా సదస్సులో ప్రసంగిస్తారు. ఆక్లాండ్లో ముర్ము ప్రవాస భారతీయులతో ముచ్చటిస్తారు. తైమూర్ లెస్టే పర్యటన చివరి దశలో ఆ దేశ రాజధాని డిలి లో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. తైమూర్-లెస్టేలోని ప్రవాస భారతీయులు, దేశ మిత్రులతో కమ్యూనిటీ రిసెప్షన్కు

హాజరవుతారు. రాష్ట్రపతి మూడు దేశాల పర్యటన భారతదేశ యాక్ట్ ఈస్ట్ పాలసీకి మరింత ఊపునిస్తుందని, ఆగ్నేయాసియా- పసిఫిక్ ప్రాంతంపై భారతదేశ ప్రత్యేక దృక్కోణాన్ని తెలియజేస్తుందని భావిస్తున్నారు.

NSD

**CDS:**

భారత త్రిదళాధిపతి జనరల్ అనిల్ చౌహాన్ రక్షణ దళాలకు సంబంధించిన ఆర్థిక అంశాలను చర్చించడానికి న్యూఢిల్లీలో రేపు ఒక సమావేశం నిర్వహి స్తారు. రక్షణ దళాల మధ్యన ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన అంశాలలో సమన్వయము పెంపొందించాలన్న ఉద్దేశంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. రక్షణ దళాలకు అవసరమైన వస్తు, సామాగ్రిని కొనుగోలు చేసే అంశంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కూడా ఈ సమావేశంలో చర్చిస్తారు . రక్షణ దళాల ఆర్థిక సలహాదారులు, కొనుగోలుకు సంబంధించిన డైరెక్టర్ జనరల్, ఇతర ముఖ్య అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

UNI

**అమిత్ షా**

చండీగడ్ లోని మనీమజ్రాలో 24 గంటల పాటు నిరంతరాయంగా నీటి సరఫరా పైలెట్ ప్రాజెక్టును కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు ప్రారంభించారు . మనీ మజ్రాలో 75 కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు MGD ల నీటిని నిలువ చేసే వాటర్ ట్యాంకును నిర్మించామని, 12 వేల కొత్త నీటి కనెక్షన్లు అందించామని అమిత్ షా చెప్పారు. నీటి వృధాను అరికట్టాలన్న ప్రధాన ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేసినట్టు మంత్రి తెలిపారు . నిరంతరాయంగా ప్రతిరోజు 24 గంటల పాటు చొప్పున నీటి సరఫరా చేయటం వలన నీటిని నిలువ చేసుకోవాల్సిన అవసరం లేకుండా ఉంటుందని తద్వారా నీ టి వృధాను అరికట్టవచ్చని మంత్రి వివరించారు.

NEWS ON AIR

**CM:**

తెలంగాణకు పెట్టుబడులను గణనీయం గా ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో తన ప్రతిష్టాత్మక పర్యటనను ప్రారంభించారు. ప్రవాస భారతీయులతో సంబంధాలను పెంపొందిం చడంలో భాగంగా ఈరోజు ముఖ్యమంత్రి ప్రవాస భారతీయులతో సమావేశమవుతారు. రేపు పలు సంస్థల ప్రతినిధులతో కీలక చర్చలు జరుపుతారు. కాగ్నిజెంట్ సంస్థ CEOతో పాటు RCM, TBC, కార్నింగ్, జోయిటస్ వంటి పలు ఇతర సంస్థల ప్రతినిధులతో కీలకమైన సమావేశాలను నిర్వహి స్తారు. పెప్సీకో , హెచ్‌సీఏ ఉన్నతాధికారులతో చర్చలు జరిపిన అనంతరం ఎల్లుండి ముఖ్యమంత్రి వాషింగ్టన్ చేరుకుంటారు. ఈ పర్యటన ఆర్థిక సహకారాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నాలలో ఇది ఒక ముఖ్యమైన దశ గా పరిశీలకులు వర్ణిస్తున్నారు . ఈ 10 రోజుల పర్యటనలో భాగంగా, ముఖ్యమంత్రి డల్లాస్, శాన్ ఫ్రాన్సిస్కో మొదలైన ప్రధాన నగరాల లో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆ తర్వాత దక్షిణ కొరియాలోని సియోల్‌ను ముఖ్యమంత్రి సందర్శిస్తారు. ఈ పర్యటన విజయవంతం కావాలని రాష్ట్రానికి మంచి జరగాలని ఆశిస్తూ బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

**DESK**

**SOP**

వాయు, రోడ్డు, రైల్వే, జలమార్గాల వంటి వివిధ ప్రయాణ మార్గాల ద్వారా మానవ అవయవాలను రవాణా చేయడానికి ప్రామాణిక నిర్వహణ విధానాలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు దేశవ్యాప్తంగా అవయవ మార్పిడిలో పాల్గొనే వారికి మార్గదర్శక పత్రంగా పనిచేస్తాయి. కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర మాట్లాడుతూ... ఈ విధానాలు దేశవ్యాప్తంగా ఉన్న అవయవాలను తిరిగి పొందే, మార్పిడి చేసే

సంస్థలకు ఉత్తమ పద్ధతులు , నాణ్యతా ప్రమాణాలకు కట్టుబడి ఉండేలా చూసేందుకు ఉపకరిస్తాయని అన్నారు.

NSD

**TRAIN:**

విశాఖపట్నం రైల్వేస్టేషన్లో ఈరోజు జరిగిన అగ్ని ప్రమాదంలో ఖాళీగా ఉన్న ఎక్స్ ప్రెస్ రైలు కోర్బా - విశాఖ ఎక్స్ప్రెస్ రైలు ఏసీ బోగీల్లో మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో బీ 6, బీ 7, ఎం 1 ఏసీ బోగీలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆ సమయంలో రైలులో ప్రయాణికులెవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. రైల్వే సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు. షార్ట్సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగిఉండొచ్చని రైల్వే సిబ్బంది భావిస్తున్నారు.

(DESK)

**KERALA WAYANAD**

కేరళ వ యనాడులో సంభవించిన వరదల కారణంగా ఏర్పడిన విపత్తులో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కొండచర్యలు విరిగిపడిన ఈ ఘటనలో ఇప్పటి వరకు 300 మందికి పైగా మృతి చెందా రని భావిస్తున్నారు. మలప్పురం జిల్లాలోని చాలియా నది వద్ద గాలింపు చర్యలు విస్తృతంగా కొనసాగుతున్నాయని మా ఆకాశవాణి ప్రతినిధి తెలిపారు . ఈ విపత్తు నుంచి బ్రతికి బయటపడిన వారి పిల్లలకు మానసిక ధైర్యం అందించాలన్న ఉద్దేశంతో కేరళ రాష్ట్ర ప్రభుత్వం 137 మంది కౌన్సిలర్లను నియమించింది . ముండక్కాయ్ , చూరాల్ మల ప్రాంతాలలో వైద్య శిబిరాలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కేంద్ర మంతి సురేష్ గోపి ఈరోజు ఉదయం బాధిత ప్రాంతాలలో పర్యటించి పరిస్థితులను సమీక్షించారు.

NEWS ON AIR

**SUNDARBAN WEST BENGAL**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సుందర్ బన్ ప్రాంతంలోని నదులలోకి పెద్ద ఎత్తున నీటి ప్రవాహం పెరుగుతోంది. పరిస్థితిని సమీక్షించేందుకు కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశారు. గంగాసాగర్, మౌసిని ద్వీపం, గోబర్ధన్ పూర్, గోరామరా, తదితర ప్రాంతాల్లోని నదులలో నీటి ప్రవాహం పెరగడంతో యెల్లో హెచ్చరికను జారీ చేశారు. మరోవైపు ముంబై పరిసర ప్రాంతాలలో గత రాత్రి నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి . పూణేలో కూడా అతి భారీ వర్షపాతం నమోదయింది. నిన్నటి నుంచి నాసిక్ లో కూడా అతి భారీ వర్షం కురుస్తోంది . సతారా ప్రాంతానికి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ను జారీ చేసింది . ముంబై పరిసర ప్రాంతాలకు, థానే, నాసిక్, పాల్ఘార్, పూణె, రాయగడ్,రత్నగిరి, సాంగ్లీ ప్రాంతాలకు ఆరెంజ్ హెచ్చరికను వాతావరణ శాఖ జారీ చేసింది.

NEWS ON AIR

**CLOUD BURST KASHMIR**

కాశ్మీర్లో కురిసిన భారీ వర్షాల వలన బురద కొట్టుకు రావడంతో శ్రీనగర - లే జాతీయ రహదారిలో గంధర్ బాల్ వద్ద బురద పేరుకుపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది . ఈ ఆటంకాలను తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు . పరిసర ప్రాంతాల్లో పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. జాతీయ రహదారితో పాటు ఆ ప్రాంతంలోని నివాసితుల గృహాలు కూడా దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు . అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం సంబంధించిన సమాచారం అందలేదు.

NEWS ON AIR

**PARIS OLYMPICS:**

పారిస్ ఒలింపిక్స్ హాకీలో భారత పురుషుల జట్టు సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. ఇవాళ జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో భారత్... బ్రిటన్ జట్టును ఓడించింది. ఈ మ్యాచ్ లో నిర్ణీత సమయానికి స్కోరు 1-1తో సమం కావడంతో విజేతను తేల్చేందుకు పెనాల్టీ

షూటౌట్ నిర్వహించారు. పెనాల్టీ షూటౌట్ లో భారత్ 4-2తో విజయం సాధించి సెమీస్ లో ప్రవేశించింది.

NSD

**CRICKET:**

భారత్, శ్రీలంక జట్ల మధ్య జరుగుతున్న మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా రెండవ మ్యాచ్ లో శ్రీ లంక 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 240 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన భారత్ కడపటి వార్తలందే సమయానికి 5 ఓవర్లలో 29 పరుగులతో ఆడుతోంది.

NSD

**AMIT SHAH**

Union home minister Amit Shah today inaugurated the 24x7 water supply pilot project in Manimajra, Chandigarh. The Minister said that around one lakh people of Manimajra will benefit with 24x7 water supply. He said around 75 crore has been spent on this project and 4 MGD water tank have been constructed at Manimajra, 12,000 new water connections have been installed. He said that the project is aimed at avoiding wastage of water by minimising its storage by the public through 24x7 high-pressure supply. Other objectives include water resource augmentation through leakage reduction, smart metering, limited dependence on groundwater and monitoring of energy consumption. The total cost of the said project is 160 crore rupees, which has two components - capital work and installation of water meter work.

**HP FLOODS:**

In Himachal Pradesh, search operation for missing people in the cloudburst incident in Shimla, Mandi and Kullu districts is underway on the fourth day today. Total 44 people are still missing in the cloudburst incidents. Deputy Commissioner of Shimla District Anupam Kashyap reviewed the current situation with the search team. He said, the force deployed for the search operation will be increased. He said that instructions have been given to the Public Works Department, Jal Shakti and Food and Supply Department

to provide essential services at the affected sites. On the other hand, two bridges of the Border Roads Organisation were damaged due to cloudburst late night.

**KERALA - WAYANAD**

Search operations led by the Army continue in Wayanad, devastated by the huge landslide last Tuesday. Over 300 persons are believed to have lost their lives in the landslide. More from our Kochi Correspondent: "Search operations in the landslide affected areas have entered the sixth day today. Searches have been intensified in the Chaliyar river in Malappuram district, The State Health Department has taken up counselling and assistance for children who survived the landslide. 137 Counsellors have been deployed for this purpose. The Department has also set up clinics at Mundakkai and Chooralmala areas. Minister of State for Tourism, Petroleum and Natural Gas Suresh Gopi visited the landslide affected areas in Wayanad this morning to take stock of the situation."-- With Arun Vincent and Raj Mohan’s report, Jigyasa Pandey Akashvani News, Delhi.

**SUNDERBAN WEST BENGAL**

In West Bengal, rivers in a large section of Sunderban are having heavy flow of water. Control room has been opened at block and subdivision level. Earlier river banks in Gangasagar, Mausuni island, Gobardhanpur of Pathar pratima and Ghoramara areas were flooded and embankment breached due to heavy rain and tide. Yellow warning has been issued for today.

Mumbai and its suburban areas witnessed heavy rainfall throughout last night and this morning. Heavy rainfall was also experienced in Pune. Extremely heavy rainfall has been lashing Nashik since yesterday. The IMD has issued a red alert for Satara and an orange alert has been sounded in Mumbai suburban, Thane, Nashik, Palghar, Pune, Raigad, Ratnagiri and Sangli.